అమృతాంజనివారి
తామరమంధు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 340 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 16-3-1959 Reg. No. M. 1118 4 పుటలు 7 పైసలు

ద్వితీయప్రణాళికలోనే పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం

ఆహారధాన్యాలపై విక్రయం పన్ను

రద్దుచేయడానికి వీలులేదని రాష్ట్ర ఆర్థికమంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 14: "ఆహార ధాన్యాలపై విక్రయంపన్ను ద్వారా రెండుకోట్ల రూపాయలు వస్తున్నాయి. అట్లాంటిదానిని రద్దుచేయటానికి వీలులేదు. ఆహార ధాన్యాలపై విక్రయంపన్ను ప్రజలకు బాధాకరంగా వుండటంలో యథార్థంలేదు" అని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు. రూపాయి ఖరీదు బియ్యానికి అర్థణా, జవారు, రాగులపై కానీ పన్ను విధిస్తున్నారన్నారు.

కానీజ్యపన్ను, ఇతర చిల్లర వస్తువుల్లో ఇప్పుడు అరికిన తర్వాత సమర్థవంతం ఇనుపఅగ్గిపెట్టెలపై పన్ను తగ్గించి పుగాకు పై ఎక్సైజ్ సుంకం మినహాయించి పన్ను వసూలుచేసే విషయం పరిశీలనలో వుందని ఆర్థికమంత్రి చెప్పారు.

ఈ విషయాలు త్వరలోనే నిర్ణయం జరుగుతుందనీ, చిల్లరమీద అమ్మకం పన్ను బదులు కొనుగోలుపన్ను విధించేందుకు వీలుగా విక్రయంపన్ను కానూన్ని ప్రభుత్వం మార్చవలసిరాని కూడ చెప్పారు.

పన్ను ఎగవేతను అరికట్టటంలో ప్రత్యేక కానీజ్య సంస్థల సహకారం కోరుతూ ఆర్థిక మంత్రి ఇంకా ఇట్లా అన్నారు: "వర్తకులు లెక్కలు ఎలా వ్రాయాలో పన్ను విధించేందుకు ప్రభుత్వం సంవత్సరాన్ని అనుసరించి 1958 అక్టోబరు 31 నుండి 1959 మార్చి 31 వరకు తీసికోవాలని నిర్ణయించింది. అందువల్ల ప్రభుత్వానికి సవ 26 అక్షరాలు లభించింది. ఉత్పత్తిమీద విక్రయం పన్నును తగ్గించేవిషయం ఆలోచిస్తాం. పన్ను ఎగవేతను అరికట్టేందుకు అదనపుసిబ్బందిని నియమించి కొత్త శాఖలను ఏర్పాటుచేశాం."

కానీజ్య సంస్థలకు ఇప్పటి సహకారం తీసుకోవడంలో జరిగింపే విషయంలో ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం చేస్తుంది. వంటనూనెతీసుకు పూనుకోకుండా కొంతభాగం ఇప్పటివిషయంలోనూ అలాగే జరుగుతుంది."

మంత్రి సమాధానం ఇచ్చినతరువాత సభలోనూ మంత్రి కొత్త పథకాన్ని మంజూరుచేశారు.

అంతకుపూర్వం జరిగిన చర్చలో శ్రీ గోపాలస్వామి పన్నుల్ని అగ్గిపెట్టెలమీద విక్రయంపన్ను తీసివేయాలని, చెల్లమునకు కొనుగోలు పన్ను వసూలుచేయాలని కోరారు.

శ్రీ బసవపున్నయ్య (స్వతంత్ర) ఆహార ధాన్యాలమీద పన్నును రద్దు చేయాలన్నారు.

శ్రీ వసంతరావు రావూరి (కాంగ్రెసు) కొబ్బరి సూపారు పన్ను వసూలు చేస్తున్నందుకు కొబ్బరిపై పన్ను పై వ్యతిరేకించారు. హోటళ్లనుండి రైసెన్సు రుసుం మాత్రం వసూలు చేయాలన్నారు.

శ్రీ యస్. కాముల (డెమొక్రాట్) బియ్యంపై పన్నును జిల్లాయా పన్నుతో పోల్చారు.

శ్రీ కడ్డం నారాయణరెడ్డి (కాంగ్రెసు) పందిపెంట అమ్మకపన్నుపై

చిల్లర వస్తువులనుండి విక్రయం పన్ను వసూలు చేయకూడదనీ, శ్రీ టి. అప్పారావు (కాంగ్రెసు) పన్ను ఎగవేసే వారిని కఠినంగా శిక్షించాలనీ, శ్రీ కె. గోపాలరెడ్డి (కాంగ్రెసు) కానీజ్య పన్నులాభం కీలు పెంచాలనీ కోరారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (కమ్యూనిస్టు) ప్రభుత్వాల సంఘాల నీతి పరిధిని పథకములకు ఎక్కువ ధనం ఏర్పాటు చేయాలన్నారు.

రాష్ట్రపతి

ఇండోచైనాకు ప్రయాణం

కలకత్తా, మార్చి 15: రాష్ట్రపతి డాక్టరు రాజేంద్ర ప్రసాద్ నేటి ఉదయం ఇక్కడినుంచి విమానంలో డాంకాకు బయలుదేరి వెళ్ళారు. ఇండో చైనాలో 12 రోజులు రాష్ట్రపతి పర్యటిస్తారు.

ఇవాళ్ల ఉదయం ఎనిమిదింటి తరువాత రాష్ట్రపతి డాక్టరు రాజేంద్ర ప్రసాద్ ప్రయాణం చేస్తున్న విమానం డమ్ డమ్ విమానాశ్రయం నుంచి బయలుదేరి వెళ్ళింది.

రాష్ట్రపతితో పాటు కేంద్ర ప్రభుత్వ రక్షణశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, రాష్ట్రపతి అంతరంగిక కార్యదర్శి శ్రీ ఎ. వి. పాయ్, సైనిక కార్యదర్శి మేజర్ జనరల్ హరిసింగ్ రాయణ్ సింగ్, విదేశీ వ్యవహారాలశాఖ సహాయ కార్యదర్శి శ్రీ కె. వి. అతల్ కూడా ఈ పర్యటనలో వెళ్ళారు, గయనుంచి తెచ్చిన కొన్ని బోధి మొక్కలను కూడా తనతో రాష్ట్రపతి ఈ పర్యటనలో తీసుకు వెళ్తున్నారు.

చైనా జపాన్‌లలో ఉక్కు పరిశ్రమ పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 14: చైనా, జపాన్‌లలో ఉక్కు పరిశ్రమతీరు తెన్నులను తెలుసుకునేందుకు అయిదుగురు నిపుణులబృందమును భారతదేశం పంపిస్తుంది ఈ బృందానికి శ్రీ కె. యస్. రఘుపతి నాయకుడు. వీరు ఈనెల 17 న భారతదేశంనుంచి బయలుదేరి వెళ్తారు.

సిరియాపై ఇరాక్ విమానాలదాడి

రెండు గ్రామాలపై మరతుపాకి కాల్పులు

కైరో, మార్చి 14: ఇరాక్ విమాన బలానికిచెందిన మూడు 'ఫ్యూరీ' యుద్ధ విమానాలు నేటి అపరాహ్ణం సరిహద్దు అతిక్రమించి సిరియా భూభాగంపై రాకెట్లు ప్రయోగించినవని, రెండు గ్రామాలమీద మరతుపాకి కాల్పులు జరిపినవని సిరియా పదాతిబలాధికారులు ఈరాత్రి ప్రకటించారు.

ఆ విమానాలు కిరియా పరిధిలోని పట్టి పట్టి కిలోమీటర్ల దూరం (6.2 మైళ్ళు) ఈవలికి వచ్చినవని, రాకెట్లను మరతుపాకి కాల్పులను గురి అయి ఒక హెలికాప్టర్ మండి ధ్వంసమైనదని సిరియా అధికారులు వివరించారు.

ఇరాక్ హెచ్చరిక

అంకరా, మార్చి 14: "దేశభద్రతకు భంగం కలిగించడానికి ఎవరు కుట్ర పన్నినా వారి పన్నాగాలు భగ్నపరచడానికి ఏలాంటి చర్యలు అయినా జరపడానికి ఇరాక్ జనరల్"దని బాగ్దాద్ రేడియో నేటివార్త ప్రచారంచేసింది.

సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ నిన్న డమస్కస్‌లో ప్రసంగిస్తూ ఇరాక్ కమ్యూనిస్టులను, ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీమ్ ఖాసింను విమర్శించారు. దానికి సమాధానంగా బాగ్దాద్ రేడియో పై విధంగా ప్రకటించినది.

నాసర్ ప్రకటన

"అనేక శతాబ్దాలు గడిచినతరువాత ఈజిప్టు, సిరియాల సైన్యాలు నేటికి తిరిగి ఏకమైనవి. 12 వ శతాబ్దంలో తార్తారులను నిర్జించి స్వాతంత్ర్యం సాధించినట్లు గానే ఇప్పుడు కూడా తిరిగి అరబ్ ప్రపంచాన్ని విముక్తం చేయగల" మని ఈ ఉభయదేశాల పదాతి విమానబలాల సంయుక్త విన్యాసాలు ముగిసినపిదప డమస్కస్‌లో నేడు శ్రీ నాసర్ చెప్పారని కైరో రేడియో ప్రకటించినది.

"ఈజిప్టు సిరియాల సైన్యాలు ఏకం కాగానే పాశ్చాత్యవాదుల అధికారం నుంచి విముక్తులయ్యాయని. గతంలో మన సైన్యాలు ఏకమై ఇరాక్‌ను ఆక్రమించుకొన్న తార్తార్ సైన్యాలను పారద్రోలి ఇరాక్‌ను విముక్తంచేసిన" పని కూడా ఆయన చెప్పారు.

కర్నల్ షావాఫ్ హత్య

కైరో, మార్చి 14: ఇరాక్‌లో తిరుగుబాటు లేవదీసిన కర్నల్ అబ్దుల్ వహాబ్ షావాఫ్ పోరాటంలో గాయపడి ఆస్పత్రిలో ఒంటరిగాఉన్న సమయంలో ఖుర్దిష్ రెగకు చెందిన ఆస్పత్రి ఉద్యోగి తాహా ఎల్ ముక్తార్ 10,000 దీనారాల (10,000 పౌన్లు) బహుమతికి ఆశపడి కర్నల్ షావాఫ్ రివాల్వర్‌తోనే ఆయనను హత్యచేశారని కైరోలో వార్తాపత్రిక 'అల్ అహ్రాం' నేడు ప్రకటించినది. కర్నల్ షావాఫ్‌ను చంపినవారికి 10 వేల దీనారాలు బహుమతి ఇవ్వడం జరుగుతుందని ఇరాక్ ప్రధాని జనరల్ ఖాసిం ప్రకటించారు.

"జనరల్ ఖాసిం ధైర్యంతో అల్పాయి కమ్యూనిస్టు సభ్యులతో మాత్రమే మంత్రివర్గం ఏర్పాటు చేయాలంటూ కమ్యూనిస్టులు కోరగా అందుకు అంగీకరించా"రని 'అక్బర్ ఎల్ యాం' పత్రిక ప్రకటించినది.

అందుచేతనే క్రిందటినెల ఇరాక్ మంత్రివర్గంలో ఆరుగురు సభ్యులు రాజీనామా ఇచ్చిన తరువాత బాసుపక్షం వారికి అధికమైన ప్రాధాన్యమిస్తూ మంత్రివర్గం పునర్నిర్మించడం జరిగినది. రాజీనామా సమర్పించినవారు జాతీయవాదులని కూడా ఈపత్రిక ప్రకటించినది.

ప్రాథమిక నివేదిక సిద్ధం: మంత్రి ప్రకటన

త్వరలో కేంద్ర ప్రభుత్వ పరిశీలనకు సమర్పణ

["ఆంధ్రపత్రిక" ప్రతినిధి]

హైదరాబాదు, మార్చి 15: "ద్వితీయపంచవర్ష ప్రణాళికాలంలోనే గోదావరినదిపై పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి ఉపక్రమించడానికి రాష్ట్రప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. ప్రాజెక్టు దస్త్రాలు ప్రాథమిక నివేదిక పూర్తి అయి అచ్చు అయింది. త్వరలోనే కేంద్రప్రభుత్వ పరిశీలనకు దానిని పంపిస్తున్నాం." అని ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖమంత్రి శ్రీ కె. వి. నరసింగరావు ఇవ్వాళ చెప్పారు.

"మంత్రి ఇంకా ఇట్లా అన్నారు:— అన్నివిధాలా వెనుకబడిన తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధిచేయడానికి ఇతర ప్రాంతాలతో సమానంగ లేవలసి వుంది. అందునిమిత్తం పోచంపాడు ప్రాజెక్టుకు కట్టితే ప్రజల దారిద్ర్యం కొంతవరకు తొలగగలదు. పోచంపాడు ప్రాజెక్టుకు ప్రథమదశలో 15 కోట్ల 25 లక్షల రూపాయలు వ్యయం అవుతుందని ఇంజినీర్లు అంచనా వేశారు. నదులు, కాలవల త్రవ్వకం నిమిత్తం మరి కొంత కోట్ల రూపాయలు కావలసి వుంటుంది. ప్రథమదశలో మూడులక్షల యాభైవేల ఎకరాల పొలములోకి నీరు వస్తుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రంకూడా తగినంత సహకారం ఇస్తుందని ఆశిస్తున్నాను."

పాక్ పరిస్థితుల పరిశీలన

కరాచీ, మార్చి 14: దేశంలో పరిస్థితులను సింహావలోకనం చేసేందుకు ఢాకాలో వచ్చేనెల ప్రారంభంలో ఉన్నతాధికారుల సమావేశాన్ని పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్‌ఖాన్ ఏర్పాటు చేశారు.

సమావేశానికి జనరల్ అయూబ్ అధ్యక్షత వహిస్తారు. రెండు రాష్ట్రాల గవర్నరులూ, వివిధ ప్రాంతాల సైనిక పరిపాలనా నిర్వహణాధికారులూ, అధ్యక్షుని మంత్రి మండలి సభ్యులూ సమావేశంలో పాల్గొంటారు.

అబ్దుల్లా పన్నిన కుట్రలో పాక్ ఆర్థిక సహాయం

నేర విచారణలో ప్రాసిక్యూషన్ కథనం

జమ్ము, మార్చి 14:— "కాశ్మీర్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి జరిగిన ఘోరమైన కుట్రలో షేక్ అబ్దుల్లా అతి ప్రధానమైన భూమికను నిర్వహించారు. ఈయనకు ఇందులో తోడ్పడిన వారిలో ప్రధమ గణ్యుడు అఫ్జల్ బేగ్. బేగం అబ్దుల్లాగూడా ఇందులో చాలా పనిచేసింది" అని ప్రాసిక్యూషన్ న్యాయవాది శ్రీ జి. ఎస్. పథక్ నేడు స్పెషల్ మేజస్ట్రేటు శ్రీ ఎన్. కే. కాక్‌ముందు, కాశ్మీరు కుట్ర నేరస్థులపై నేరారోపణ చేస్తూ ప్రకటించారు.

రణబీర్ పీనల్ కోడు 12-ఏ, సెక్షన్ క్రింద, అదే పీనల్ కోడులోని 120-బి సెక్షన్ క్రింద ఈ సెక్షనులోని 82, 80 నిబంధనల క్రింద వీరంతా నేరంచేశారని, కుట్రచేసి అధికారంలోవున్న ప్రభుత్వాన్ని కూలద్రోయాలనే ఘోరమైన నేరానికి వీరు ఒడిగట్టారని, ఇటువంటి కుట్రలు ప్రపంచంలో ఏస్వాయత్తరాష్ట్ర ప్రకారమైనా ఘోరాపరాధాలుగా పరిగణింపబడతాయని, ఇటువంటి కుట్రలవల్ల సమాజంలో విపరీత దుష్పరిణామాలు సంప్రాప్తం అవుతాయి గనుక, ఈ నేరాన్ని ఏ ధర్మశాస్త్రం అయినా సరే, అతిదుర్మార్గమైన నేరంగా పరిగణిస్తూ వుంటుందని శ్రీ పథక్ ఈ సందర్భంలో తెలియజేశారు.

ఈ కుట్రకేసులో మొత్తం 24 మందిపై నేరారోపణచేసి, కాశ్మీర్ ప్రభుత్వం విచారణకు నిల్పుతోంది. వీరిలో షేక్ అబ్దుల్లా, మీర్జా అఫ్జల్ బేగ్, ఖ్వాజాలతీఫ్, మొహమ్మద్ అమీన్ ప్రభృతి ప్రసిద్ధులు చాలామంది వున్నారు. వీరంతా కలిసి, పాకిస్తాన్‌తో చేతులుకలిపి, కాశ్మీర్ లో ప్రభుత్వాన్ని, అక్రమమార్గాలద్వారా కూలద్రోయ్యడానికి ఏవిధంగా కుట్ర పన్నింది, ఈ కుట్రను కొనసాగించడానికి ఏమి, ఏమి, చేసింది, పాకిస్తాన్ నుంచి ఎంతఎంత డబ్బును, విద్రోహపూరిత సహాయంగా పొందింది త్రిపథక్ నేడు వివరించారు. "వీరు డబ్బుకు ఒక కొత్తపారిభాషిక పదాన్ని కనిపెట్టారు. వీరి భాషలో "కెన్సిలిస్" అంటే డబ్బుఅని అర్థం" అని చెప్పారు.

"కాశ్మీర్‌మీద ఇటువంటి ఘోరమైన కుట్రను పన్నడంలో షేక్ అబ్దుల్లా వంటి వారు చేరడం, ఇందుకోసం పాకిస్తాన్‌తో చేతులు కల్పడం చాలా విచారాన్ని కలించేవిషయం, ఈ పాకిస్తానీలు కాశ్మీర్‌లో ఆచరించిన ఘోరాలను ప్రజలు ఇంకా సరిగ్గా మరిచిపోను గూడా మరిచిపోలేదు. అయినా షేక్ అబ్దుల్లా ఈ కుట్రకు దిగడం, పాకిస్తాన్‌తో చేతులుకలిపి, భారతదేశాన్ని కాపాడ్ చేయం అని, బక్షీగులాం మహమ్మద్‌ను ఆయన అనుచరులను గూండాలని, కాఫిర్ భారత్‌కు దాసోహం దాసులని నిందించడం, రాష్ట్రంలో జాతాల అల్లకల్లోలం తెచ్చిపెట్టడానికి పూనుకోవడం ఇదంతా పరమఘోరంగా కన్పిస్తుంది" అన్నారు.

కుట్రలో పెద్దఉద్యోగస్థులు

శ్రీ పథక్ తమవాదాన్ని వివరిస్తూ ఇట్లా చెప్పారు: ఈ కుట్రలో చేరినవారిలో చాలా పదవులుకన్న వారు పెద్ద పదవులు వహించినవారున్నారు, ప్రభుత్వోద్యోగులుగూడా వున్నారు. అందువల్ల ఈకుట్రమరీ ఘోరమైంది అవుతోంది. వీరిదోషం పెద్దదైపోతోంది.

"1958 ఆగస్టు, 1958 ఏప్రిల్ 29 మధ్య ఈ కుట్రదారులు వీరి ఏజంట్లు, పాకిస్తాన్ ఉద్యోగస్థులు, ఏజంట్లతో చేతులుకలిపి, అక్రమదౌర్జన్యాన్ని ఉపయోగించి, అక్రమ నేరాలకు దిగి రాష్ట్రప్రభుత్వాన్ని కూలద్రోయ్యడానికి కుట్ర పన్నారు. రాష్ట్రప్రభుత్వాన్ని కూలద్రోసి, పాకిస్తాన్ కు ఈ రాష్ట్రాన్ని కట్టబెట్టాలన్నదే, యీ కుట్రకు వీరు పెట్టుకున్న ప్రధాన

(8 వ పేజీ చూడుడు)

మార్చి 10 వ తేదీన బోవియెట్ సౌహార్దసంఘసభ్యులకు బొంబాయి రాజభవనంలో విందుజరిగింది; ప్రధానిశ్రీ నెహ్రూ గవర్నర్ శ్రీ ప్రకాశ్ ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు

"సహకార సేద్యం ఇష్టంలేనివారు కాంగ్రెస్ నుంచి వైదొలగవచ్చు"

ప్రధాని శ్రీ నెహ్రూ పట్టుదల

నాగపూర్ తీర్మానాలను సమర్థిస్తూ పార్లమెంటరీ పార్టీ చర్చలో ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 14: కాంగ్రెస్ ఛిన్నాభిన్నం అయిపోయినా సరే, తాము భూమిసంస్కరణలను గురించి, సహకార సేద్యాన్ని గురించి నాగపూర్‌లో చేసిన తీర్మానాలను అమలుజరిపేదేనని, ఈ తీర్మానాలతో ఏకీభవించనివారు కాంగ్రెస్‌లోంచి వెళ్లిపోవడం మంచిదని ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో స్పష్టంగా ప్రకటించారు.

ఈ తీర్మానాలు, వీటిని అమలుజరపడం కాంగ్రెసువాదులకు ఒక అగ్నిపరీక్ష కాబోతోంది. ఈ పరీక్షలో అంతా పాసు అయి నిలబడవలసి వుంటుంది. ఈ తీర్మానాలను వ్యతిరేకిస్తున్నవాళ్లు చాలామంది దేశంలో వున్నారు. వారు ఈ తీర్మానాలను గురించి దుర్వ్యాఖ్యానాలు గూడా చేస్తున్నారు. ఈ పరిస్థితులలో మనం ఐకమత్యాన్ని పెంపొందించుకొని, ఈ విపత్కరపరిస్థితులను ఎదుర్కొనలేకపోతే దెబ్బతినిపోతాము" అని శ్రీ నెహ్రూ ఈసందర్భంలో హెచ్చరికచేశారు.

నాగపూర్ తీర్మానాలను గురించి ఆలోచనచేస్తూ వున్నప్పుడు, అందులోని వివిధ విషయాలను గురించిన్నీ, వివరాలను గురించిన్నీ అనుమానాలు, చిన్న చిన్న అభిప్రాయ భేదాలువస్తే రావచ్చుగాని, ఆ సలు తీర్మానాలనే కాదనడం తనకు అర్థంకాకుండా వున్నదని, నాగపూర్‌లో కాంగ్రెస్ మహాసభ ప్రపంచించిన సిద్ధాంతాల విషయంలో అభిప్రాయ భేదాలంటూ వచ్చేందుకు వీలులేదని, ఈ నాగపూర్ తీర్మానాలలోని ప్రధాన సూత్రాలు నచ్చనివాళ్లు కాంగ్రెస్‌ను వదిలిపెట్టి పోవచ్చునని గూడా శ్రీ నెహ్రూ స్పష్టంగా కాంగ్రెసువాదులకు తెలియజేశారు.

నేడు జరిగిన పార్టీ సమావేశంలో దాదాపు 3 గంటలపాటు నాగపూర్ తీర్మానాలను గురించి చర్చ జరిగింది. క్రిందటి వారంలో యీ పార్టీ సమావేశం జరిగినప్పుడు చాలామంది సభ్యులు నాగపూర్ తీర్మానాలను పూర్తిగా వ్యతిరేకిస్తూ మాట్లాడారు కాని ఈ సభలో అట్లా మాట్లాడలేదు. మొదటగా కాకు నాగపూర్ తీర్మానాలతో పూర్తిగా ఏకీభవిస్తున్నామని అంటూ, తర్వాత, కొంచెం విమర్శచేసే చేశారు. లేకపోతే లేదు. ఈ తీర్మానాలను గురించి తమకు కొన్ని అనుమానాలు వున్నాయని, వాటిని తీరిస్తే సరిపోతుందని చెప్పుకున్నారు.

ప్రధానమంత్రి ఇట్లా అన్నారు: సభ్యులు తమకువున్న అనుమానాలు చెప్పుకోవచ్చు. ఈ తీర్మానాలను గురించి తమకువున్న అభిప్రాయాలను గూడా నిర్భయంగా బైటికి చెప్పుకోవచ్చు. అవసరమైతే అందుకోసం పార్టీ సమావేశాలను తరచు జరుపుకుంటూ వుందాము. ఇప్పుడు ఈ తీర్మా

(8 వ పేజీ చూడుడు)

పెద్దమాచానూరులో చెరువు నిర్మాణం

రు 1,71,000 లు మంజూరు

హైదరాబాదు, మార్చి 14: నెల్లూరుజిల్లా ఉదయగిరి తాలూకాలో పెదమాచనూరు గ్రామంవద్ద వేపేళ్ళవాగుమీద చెరువు నిర్మాణమునకు ప్రభుత్వం రు 1,71,000 అ బిలువగల అంచనాలను మంజూరు చేశారు.

రామగుండంలో 40 డిగ్రీల ఉష్ణం

మద్రాసు, మార్చి 14: రామగుండంలో 40 డిగ్రీలు సెంటిగ్రేడు అత్యధిక ఉష్ణోగ్రత నమోదుఅయింది. ప్రాంతం అంతటా వాతావరణం పొడిగానే వుంది.

సమస్త జనుల ఉత్సాహమునకు

ఆనందసుధ
15 రోజులకు 8 పా. రు 3/-

బాధపడు సహోదరీ మణులకు బుద్ధిమతి

స్త్రీల ఆనందానికి
స్త్రీసుధ
నెలకు 1 రూపాయి రు. 4/-

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి.
అన్ని పుస్తకాల షాపులలోను లభించును

కావలెను

ఈ క్రింద పేర్కొన్న ఆంధ్రపత్రిక, ప్రజాశక్తి పత్రికలు, పత్రికలను వారి స్వాధీనాధీనములపై విక్రయించుటకు సర్క్యులేషన్ ఏజంట్లు కావలెను.

తేదీ	జిల్లా
పోడూరు-మార్చి 16	కడప
కరీంనగర్	

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ప్రకటన

శ్రీకాకుళం తాలూకా పాతపాడు జారత్ పంతంలో 1959-60 సంగీతకు పశువులు వసూలు చేయుటకు వేలగోలజిల్లా కోర్టు రివిన్యూ అధికారిగారిచే 28-8-59 శుక్రవారం గ్రామ ఎలిమెంటరీ స్కూలు నందు పగలు 2 గం.లకు బహిరంగముగా వేలము చేయబడును. వేలము వివరములను ఏలూరు జిల్లాకోర్టు కార్యాలయము నందుగాని శ్రీకాకుళం కలెక్టరు లేదా స్పెషల్ తహసీల్దారుగారి వద్దగాని ఏలూరు జిల్లా కోర్టు రివిన్యూ అధికారిగారి వద్దగాని తెలుసుకొనవచ్చును.

(సం) ఎస్. సుబ్బారావు,
స్పెషల్ అసిస్టెంటు టు స్పెషల్ అధికారి
కక్షిదారు గోదావరి జిల్లాకోర్టు.

టెండరు నోటీసు

20-8-59 రోజు సా. 4 గం.ల వరకు అవనిగడ్డ పంచాయితీ ఆఫీసులో క్రింద పంతకము చేసినవారిచే అవనిగడ్డలో 22 ప్రదేశములలో 1½" వ. పంపులు సప్లయి చేసి పంపుటకు సీల్డు టెండర్లు స్వీకరింపబడును. అవసరాన్ని బట్టి సా. 4½ గం.లకు సమయము టెండర్లు తెరవబడును. టెండరులో పాటు ఒక్కొక్క పంపుకు రు. 6/- లు సిక్యూరిటీ చెల్లించవలెను. వివరములు పంచాయితీ ఆఫీసునందు తెలుసుకొనగలరు. పనులు 31-8-59లోగా పూర్తి చేయవలెను.

యం. సత్యనారాయణ,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
పంచాయితీ ఆఫీసు, అవనిగడ్డ.
12-8-59.

విజయవాడ మునిసిపాలిటీ

ఈ క్రింద పేర్కొన్న టెండర్లు 27-8-59 రోజు సా॥ 4 గం॥లోగా చేయబడ్డవి. వీటిని క్రింది పంతకంగారు కోరుచున్నారు. వాటిలేని టెండర్లు ఆలస్యమగు తెలుపబడును. టెండరు షెడ్యూళ్ళు 26-8-59 రోజువరకు, వారిఖరీదు చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు దర్జాసుచేసి తెలిసికొనవచ్చును.

(1) రస్తాలో 4" మెయిన్ వేయుటకు అవసరమైన సామగ్రి సప్లయి చేయుట (2) కొళాయిలకు సామాను (3) పబ్లిక్ మూతులను నిర్వహించుటకు విడిపంపింగు (4) లేబొరేటరీ పరికరములు (5) పెట్రోల్ ఇంజను డీసెలు ఇంజనుగా మార్చుట (6) ఉక్కు అలమారాలు (7) పొయ్యిలలో రేడియేటర్లు పెట్టుట (8) ఉక్కు ఫర్నీచరు, కొయ్య ఫర్నీచరు సప్లయి చేయుట (9) ట్రాక్టరును సప్లయిచేయుట (10) తక్కువ తీరగల పనివారికు డ్రైను సప్లయి చేయుట (11) శానిటరీ ఇన్స్పెక్టరుకు యూనిఫారము సప్లయిచేయుట (12) పెంటిక్రీక్ పాలుగ్రి (13) పాలలో కల్తీలు, కోలింగు పంపులు (14) 19.9.60 కి అవసరమైన క్రిమిటింగు కండిషను పనులు (15) పేపరు నరిపాలుగ్రి సప్లయి (16) ఫిల్టర్లకు భోజనము సప్లయి చేయుట.

మునిసిపల్ ఆఫీసు, విజయవాడ. } కె. విశ్వనాథరెడ్డి, కమిషనరు.

టెండరు నోటీసు
(ఆంధ్రప్రదేశ్ హైవేస్ డిపార్టుమెంటు)

గుంటూరుజిల్లా ఒంగోలు హైవేస్ డివిజను యాజమాన్యము క్రింద నున్న గుర్జపాలెం, జిల్లాపార్టు రోడ్లకు 1959-60 వ సంవత్సరము.

మెయిన్ టెనెన్సు పనులనుగానూ, నిర్ణీతధారములలో సీలు వేయబడిన కవరులలో, ఒంగోలు హైవేసు డివిజనల్ ఇంజనీరు గారికే, ఒంగోలు హైవేసు డివిజనల్ ఆఫీసులో 7-4-59 రోజు సాయంకాలము 3 గంటల వరకు టెండరులు తీసికొనబడును. టెండర్లు ఆరోజు సాయంకాలము 3 గంటల 15 నిముషములకు తెరవబడును.

(2) పనులు పేర్లు, చెల్లించవలసిన ధరావతు సొమ్ము మొదలగు వివరములు ఒంగోలు డివిజను ఆఫీసు, నోటీసుబోర్డు నందు పనిచేయుచుండును.

(3) టెండరు డాక్యుమెంట్లు ఒంగోలు డివిజనల్ ఇంజనీరుగారి కార్యాలయమునందలి హెడ్ గుమస్తాగారి వద్దనుండి 30-8-59నుండి 6-4-59 వరకు ఆఫీసు పనివేళలలో దరఖాస్తు పెట్టి తీసుకొనవచ్చును. రు. 5.10 రుసుము పేపరు హైవేసు పస్ పెన్సు III అండర్ రేమిటెన్సుకు చెల్లించి, చలానాగాని, లేక నగదుగాని చెల్లించవలయును. టెండరు ఫారములు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

ఆయా పనులకు నిర్ణయించిన ధరావతు సొమ్ము ఒంగోలు డివిజనల్ ఇంజనీరు గారి పేర "రిజర్వ్యూ డిపాజిట్ రూపములోను" "డిస్ట్రిక్టు బోర్డు జనరల్ పంచ్సుకు"గాను ట్రెజరీలో చెల్లించి, చలానాను ప్రతి టెండరు ఫారములోను జతపరచి, టెండరు దాఖలు చేయవలయును.

(5) ప్రతి టెండరుకు ఇన్‌కంటాక్సు చెల్లించిన సర్టిఫికెటు కూడా జతపర్చవలయును.

డివిజనల్ ఇంజనీరు హైవేసు, ఒంగోలు.

60 మార్చిలోగా భారత్‌కు మరో 30 కోట్ల డాలర్ల ఋణం

అమెరికా అభివృద్ధి నిధి భర్తీ అయినట్లయితే సాధ్యమని రాజకీయవర్గాల ఊహ

వాషింగ్టన్, మార్చి 13: భారత ఆర్థికాభివృద్ధికి రూపొందించబడిన పంచవర్ష ప్రణాళికపై వచ్చేవారం యిక్కడ చర్చలు ముగియటంతోనే ప్రపంచ దేశాలనుంచి 30 కోట్ల డాలర్ల కొత్తఋణాలు భారత దేశానికి లభించవచ్చునని యిక్కడి రాయబార వర్గాలు నేడు తెలియజేశారు.

ఈ సహాయ కార్యక్రమానికి అమెరికా ఎక్కువగా యిస్తూఉంటే అభివృద్ధి ఋణాలనిధి భర్తీ కావటం వల్ల, వాడాపు పట్టిపోవటంవల్ల, యీభారం కొంత కరడుకట్టింది.

అభివృద్ధి ఋణాలనిధికి, కాంగ్రెసు ఎంతమొత్తాన్ని పోటుచేసేది అంతా అనిశ్చితంగా ఉన్నందువల్ల, అమెరికా, బ్రిటన్, కెనడా, జపాన్, పశ్చిమ జర్మనీ, ప్రపంచబ్యాంకులు వచ్చే నెల మధ్యలో వారాల్లో జరుపబడున్న చర్చలు అంత జాబితాగా లేవని అధికారులు తెలియజేశారు.

దీనిపై అయిదు వేలాల, ప్రపంచ బ్యాంకు కార్యదర్శికి ప్రధాన ఋణదాతలు, భారతదేశంయొక్క విదేశీ ద్రవ్యపు లోటును కొంత భర్తీచేయటానికి, పంచవర్ష ప్రణాళిక మునిగిపోకుండా, యీ సాలాఖరుదాకా కనిపెట్టి ఉండటానికి, 85 కోట్ల డాలర్లు యివ్వాలని పేరు కిందటి ఆగస్టులో అంగీకరించారు.

ప్రణాళిక గడువు 1961 మార్చి నాటికి 60 కోట్ల డాలర్లు యిచ్చేందుకు ప్రయత్నించాలన్న ఉద్దేశ్యాన్నిగూడా పేరు అప్పట్లో వ్యక్తం చేశారు.

అమెరికా అభివృద్ధి ఋణాలనిధిని గనుక మళ్ళీ భర్తీచేసేటట్లయితే, 1960 మార్చి 31 వరకు 80 కోట్ల డాలర్లు యివ్వటంలో ఆటంకిట్కులేవీ లేవని అధికారులు భావిస్తున్నారు. ఇక జరుగవలసింది ఏమిటంటే యీ ఋణదాతల మనస్సుల్లో ఉన్న మిగతా ఋణాలనుగూడా మంజూరు చేయటాన్ని గురించి పరిశీలించే నిమిత్తం, వచ్చే వేసవిలో మరో సమావేశాన్ని పిలవటం.

పనుకబడివున్న దేశాలకిగూడా యింతవరకు యివ్వనంత ప్రపంచ దేశాల ఆర్థిక సహాయాన్ని భారతదేశానికి యివ్వాలని గత ఆగస్టులో జరిగిన యీ ఋణదాతల సమావేశం అంగీకరించింది. భారత ప్రజాస్వామ్యానికి సహాయపడటంలో ప్రధానమైన పారిశ్రామిక దేశాలు ముఖ్యపాత్రను వహించవలసి ఉన్నదనేభావంగూడా అందులో గోచరించింది.

భారతదేశం విఫలమైతే ప్రపంచానికి దెబ్బ

వాషింగ్టన్, మార్చి 12: స్వతంత్రంగా ఆర్థికాభివృద్ధిని సాధించటం భారతదేశం గనుక విఫలమైనట్లయితే యావత్ప్రపంచానికి ఒక పెద్ద దెబ్బ అని అమెరికా విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీ డగ్లస్ డిల్లాన్ నేడు పేర్కొన్నారు. అయితే భారత అభివృద్ధి కార్యక్రమము విజయవంతం కావటానికి అవసరమైన ప్రధాన కృషి భారతదేశం నుంచే రావాలని, కానీ విదేశాంక సంబంధాల సంఘంలో మాట్లాడుతూ వివరించారు. అయితే భారతదేశం స్వయంగా కొనసాగిస్తున్న చర్యలకు బలంగా పెద్ద తోడ్పాటు విదేశీసహాయంగూడా అవసరమున్నారు. భారతదేశానికి సహాయం చేయటంలో ప్రపంచబ్యాంకు వహిస్తున్న పాత్రను శ్రీ డిల్లాన్ శ్లాఘించారు.

పనుకబడిఉన్న దేశాల అభివృద్ధికి సహాయపడటంలో తమతో పాటు పాల్గొనవలసిందిగా, పశ్చిమ యూరప్, బ్రిటన్, యింకా యితర కామన్వెల్తు దేశాలు, జపాన్‌లలోని మిత్రులకు వీరు విజ్ఞప్తిచేశారు.

అతిశీఘ్రంగా ఆర్థికాభివృద్ధిసాధించటానికి ఆరాటిస్తున్న కృషిలో పనుకబడి ఉన్న దేశాల్లో భారతదేశం కన్నునిదరిగా ఎంతటి ప్రధానస్థానం ఆక్రమించేదీ నేను వివరించవలసిన పనిలేదు" అని అమెరికా సహాయ మంత్రి వివరించారు.

కాంగ్రెసు కోర్కెకు రవణ నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 11: రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వటానికి శ్రీ వి. వెంకటరమణ ఇష్టపడలేదు. పార్లమెంటరీ కాంగ్రెసుపక్షం పార్టీ సభ్యత్వమునకు శ్రీ రమణ ఇచ్చిన రాజీనామాను అంగీకరించి రాజ్యసభ సభ్యత్వానికి కూడ రాజీనామా ఇవ్వాలని కోరారు. తాను రాష్ట్రీయ సభలోని కృష్ణా కార్ లోక్ పార్టీ సభ్యుల మద్దతుతో ఎన్నికైనందున రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వవలసిన అవసరం లేదని శ్రీ రమణ పార్లమెంటరీ కాంగ్రెసు పక్షానికి తెలియజేస్తున్నారు.

డీసెల్ నూనెమీద టైర్లమీద పన్ను

శ్రీ టి. ఎస్. సంతానం విమర్శ

మద్రాసు, మార్చి 14: పన్నువిధింపు విషయంలో రోడ్డు రవాణాను పక్షపాతంతో చూస్తున్నారనీ, ఈపన్నులన్నింటి ఫలితంగా రోడ్డు రవాణా చార్జీలు ఎక్కువ అవుతాయని మోటారు వాహనాలు, మోటారు పరిశ్రమల పరిరక్షక సంఘం అధ్యక్షుడు శ్రీ టి. ఎస్ సంతానం చెప్పారు.

నిన్న సాయంత్రం శ్రీ సంతానం పత్రికా ప్రతినిధులను సమావేశపరచి డీసెల్ నూనెమీద, టైర్లమీద పన్ను విధింపు వలన కలిగే ఫలితాలను వివరించారు.

"ఇప్పటికే మోటారు పన్నులు మన దేశంలో ప్రపంచం అంతకంటె అధికంగా వున్నాయి. ఈ సంవత్సరం రాష్ట్రాలు కూడ ఆనేక పన్నులు ఎక్కువ చేశాయి. అందువలన రవాణా చార్జీలు ఎక్కువ కాక తప్పదు. డీసెలు నూనె టైరు పన్నువలన లారీకిగాని, బస్సుకుగాని రవాణా ఖర్చు మైలుకు అయిదారు నయాపైసలు పెరుగుతుంది. పన్నులన్నీ కలుపుకొని 11 నయాపైసలు అవుతుంది. ఇది రైలురవాణాకు అయ్యే ఖర్చుకంటె అధికం.

డీసెలునూనె టైర్ల పన్ను ద్వారా వరుసమానం 10 కోట్లు అంచనా వేశారు. ఇది తక్కువ అంచనా అనిగా అభిప్రాయం. ఆదాయం ఇంకా 50% ఎక్కువగ వుండవచ్చు. ఈపన్ను భారమును వినియోగదార్ల మీదనే వేసే అవకాశం కనబడదు. అందువలన బస్సులు, లారీల వారి లాభాలు 50% తగ్గుతాయి. మొత్తం రవాణా వేల మంది బస్సులు, లారీల నిర్వహణపులతో 10% అసలే వ్యాపారంనుండి తొలగిపోవలసి వస్తుంది. తత్ఫలితంగా అనేక మంది పనివారుతుంది.

పోటీవలన సుబ్రాయులో రోడ్డు రవాణా చార్జీలు తక్కువగావున్నాయి. డీసెలు నూనెకంటె చవకగ వుంటే తప్ప జనం పెట్రోలు వాడరు. భారత దేశంలో డీసెల్ నూనెగాలన్ రు 2 లు పెట్రోలు రు 3 లు అమ్ముతోంది. అమెరికాలో తప్ప ప్రపంచం అంతా డీసెలు క్రిందికి మారింది. అమెరికాలో డీసెలు ఆయిల్, పెట్రోలుకు భర సమానంగా వుంది. అయినప్పటికీ దూర ప్రయాణాలకు డీసెలునే వాడుతూ వుంటారు. అదీగాక వాహనాలు ఏ సూచనతో పైగా నడిచేదిగా మార్చటానికి బండికి రు 2 వేలవరకు ఖర్చు అవటమేగాక అందుకు అవసరమైన భాగాలను దిగుమతి చేసుకోవలసి వుంటుంది.

పెట్రోలు ధర తగ్గించి, కరువాణా సంస్థలకు డీసెలు, పెట్రోలు మిశ్రమం చేసి సరఫరా చేస్తే కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పిన డీసెలు ఆయిల్ పెట్రోలు సరుకుల లభ్యంలో వున్న అంతరం తగ్గుతుంది. అంతేగాక డీసెలు ఆయిల్ ఎక్కువ తయారవుటకు వీలుగా కుర్చీకేంద్రాలు మార్చటం కూడ అవసరం" అని శ్రీ సంతానం అన్నారు.

హిందీ ప్రచారక శిక్షణ విద్యాలయాలు

మద్రాసు, మార్చి 12: వచ్చే విద్యా సంవత్సరానికి హిందీ ప్రచారక విద్యాలయాలు మే 11 నుండి మద్రాసు, తిరుచిరాపల్లి, హైదరాబాదు, తెనాలిలో ప్రారంభమౌతాయని దక్షిణభారత హిందీ ప్రచారసభ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. శాస్త్రి తెలుపుతున్నారు.

పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు పొందవలసిన సర్టిఫికెట్లు తమ దరఖాస్తులను మార్చి 30 లోగ సభకు చేరేటట్లు పంపాలి.

శ్రీ పొట్టి శ్రీరాములు జయంత్యుత్సవం

మద్రాసు, మార్చి 16: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంత్యుత్సవం శ్రీ పొట్టి శ్రీరాములు మిషన్ యాజమాన్యాన 16 వ తేదీ పోయినారం సాయంకాలం 6 గంటలకు 214 గోవిందప్ప నాయకన్ వీధి యందుగల సౌందర్యమహాల్ నందు జరుగుతుంది. శ్రీ కె. సంజీవయ్యగారు అధ్యక్షులు అధ్యక్షత వహిస్తారు. సభానంతరం చెన్నపురి ఆంధ్ర బాలానందసంఘం బాలబాలికలచే సంగీత, నృత్య, నాట్య వినోద ప్రదర్శనములు జరుగుతాయి.

శ్రీ కె. వెంకట్రామా నుజులు నాయుడు మరణం

మద్రాసు, మార్చి 12: అప్పాండ్ కంపెనీ భాగస్వామి, శ్రీ పెరుంబూదూరు శ్రీభాష్యకారస్వామి దేవాలయం ధర్మకర్త శ్రీ కె. వెంకట్రామానుజులు నాయుడు నిన్న మరణించారు.

ఎ. ఆర్. పి. పాఠశాలలు విద్యార్థులకు ఉచిత విద్య ఉదయం శ్రీ కె. రామయ్య శెట్టియార్ అధ్యక్షతను సమావేశమై శ్రీ నాయుడుగారి మృతికి సంతాపం, వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానాలు చేశారు. శ్రీ శేషమ గౌరవార్థం ఎ. ఆర్. పి. ప్రాథమిక పాఠశాలలను, కాలేజీకోన్నత పాఠశాలను మూసివేశారు.

నేడొక ప్రకటనచేసింది.

బియ్యం ఎగుమతుల విషయం లో ప్రభుత్వం తాపీదినుకవచ్చుస్తున్నదన్న వార్తలను ఖండించటంకోసం ఈ ప్రకటన జరిగింది.

"ఆగ్నేయాసియా కూటమికి యుద్ధ స్థావరం కానివ్వం"

మలయా ప్రభుత్వ స్పష్టీకరణ

కౌలాలంపూర్, మార్చి 13: ఆగ్నేయాసియా రాజ్యకూటమి యుద్ధకార్య కలాపాలకు, ముందుగా తమ అనుమతి పొందకుండా మలయాను స్థావరంగా ఉపయోగించుకోవటానికి వీలు లేదని మలయా ప్రభుత్వం ఇవ్వాళ ఒక ప్రకటన చేసింది.

ఈ కూటమిలోని రాజ్యాలు చేసుకొన్న ఒప్పందాన్ని అనుసరించి కొన్ని విదేశీసేనలు మలయాను స్థావరంగా పెట్టుకొనివున్నాయి. ఇట్లావున్న వాటిలో ఆస్ట్రేలియా సేనలుకూడా వున్నాయి. ఆదేశపు బాంబర్ విమాన దళాధిపతి ఒకరు ఈమధ్య పెనాంగ్ రోటరీక్లబ్బులో మాట్లాడుతూ, ఈ కూటమి రాజ్యాలకు అవసరం కలిగినప్పుడు వెస్సెంటనే చర్యతీసుకోవటానికి వీలుగా తమసేనలు మలయాలో వున్నవని అన్నట్లు పత్రికలలో పడింది.

ఆ వార్తలను పురస్కరించుకొని, పరిస్థితిని స్పష్టీకరిస్తూ మలయా ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.

తాముచేసుకొన్న ఒప్పందం మలయన్ ఫెడరేషన్ రక్షణకు సంబంధించిందే మాత్రమేనని, ఆ ఒప్పందం ప్రకారం దూరప్రాచ్యంలో బ్రిటనుకు చెందిన సింగపూరు, బోర్నియో ప్రదేశాలు, హాంకాంగుపై దండయాత్ర జరిగినప్పుడు మాత్రమే మలయా బ్రిటనుతో సహకరించవలసి వున్నదనీ, మరి ఏయితర చోటాలపై దండయాత్ర జరిగినా, మలయాలో స్థావరం పెట్టుకొనివున్న కామన్వెల్త్ సేనలు మలయాను యుద్ధస్థావరంగా వినియోగించుకోవటానికిముందు మలయా ప్రభుత్వ అనుమతిని పొందవలసి వున్నదనీ ఆ ప్రకటనలో స్పష్టంచేశారు.

తూర్పు పంజాబు గ్రామంలో కాల్పులు

జలంధర్, మార్చి 12: తీగ్వా తహసీల్ పరిధిలో ఉన్న సరూల్ గ్రామంలో పోలీసులు జరిపిన కాల్పులలో ముగ్గురు పురుషులూ, ఒక స్త్రీ మొత్తం నలుగురు మరణించారనీ, పదిమంది గాయపడ్డారనీ ఇక్కడికి వార్తలు వచ్చినవి.

అభివృద్ధి పన్ను వసూలు చేసేందుకని కొంతమంది పోలీసులతో భగ్వారా తహసీల్దారు ఆ గ్రామానికి వెళ్ళగా గ్రామస్థులు ఎదిరించి పోలీసులపై రాళ్ళు రాగా, పరిస్థితి చెయ్యిజారి పోతోందని తహసీల్దారు గమనించి కాల్పులు జరపవలసినదిగా పోలీసులకు ఆదేశించాడట.

ఒక నల్లజాతీయుడు సహా పదిమంది పోలీసులూ, తహసీల్దారుగారాయలు కలిగినవట. ఇరువైపుల వారికీ ఆస్తి నష్టం చేయబోగా గ్రామస్థులు ఆయుధాలతో ఎదురు తిరిగారట. ఆవిధంగా కలిగించబడ్డని గ్రామస్థులకు నష్టపరిహారాలని గంటసేపు ఉద్యోగులు చేసిన ప్రయత్నం విఫలమైనదని అధికారులు అంటున్నారు.

శ్రీ అజయఘోష్ ప్రకటన

చండీఘర్, మార్చి 12: రైతులనుండి జనమైన కోరికలు సరవేరదానా లేదా తమ సమస్యపై గౌరవప్రదమైన పరిష్కారం కనిపెడదానా పంజాబ్‌లో అభివృద్ధిపన్ను వ్యతిరేక ఉద్యమం జరుగుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ ఇక్కడ పత్రికల ప్రతినిధులతో అన్నారు.

ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కాశ్మీర్ విధాన్‌సభలో నిన్న చేసిన ప్రకటన సంగతిని ప్రస్తావించి, ముఖ్యమంత్రి బక్షీ అవాస్తవికంగా వున్నదనీ, ఆయన ఖరీని వదులుకోకపోతే ప్రజాజనంలేదనీ శ్రీ అజయఘోష్ అన్నారు.

ఆసియా దేశాలలో అదికోత్పత్తి కృషి

న్యూఢిల్లీ, మార్చి 12: ఆసియా దేశాలలో అధికోత్పత్తి వ్యవహారాలను పరిశీలించేందుకు టోకియోలోని ఆప్రాడక్ట్ విటీ సంస్థ ఆధ్వర్యాన ఈ నెల 17 నుంచి టోకియోలో ఆసియాదేశాల ప్రతినిధుల సమావేశం జరుగుతుంది. ఈ సభకు భారతదేశ ప్రతినిధులుగా డాక్టరు కె. ఎస్. లోకనాథన్, హెచ్. డి. పారీఖ్‌లు.

ఆసియా జనాభా సమస్య

బ్రిస్బేన్, మార్చి 16: ఆసియా జనాభా సమస్యను పరిష్కరించే ఉద్దేశ్యంతో, కొన్ని భూసమస్యలను పరిశీలించటం కోసం శీఘ్ర కేంద్రాలను ఏర్పాటుచేయటానికి యీ ప్రాంతానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించటానికి సమితి ఆసియాదేశాల ఆర్థిక సహాయసంస్థ తీర్మానించింది.

ఈ తీర్మానాన్ని దక్షిణ వియత్నాం, తాయ్‌లాండ్, ఫిలిప్పైన్‌లు ప్రతిపాదించాయి.

రాజ్‌భవన్ వార్తలు

హైదరాబాదు, మార్చి 13: గవర్నరు భీమసేన్ సచార్ నిన్న రాజ్‌భవనంలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని కలుసుకున్నారు.

శ్రీమతి లలితాసచార్ బర్మత్ పురాలోని ఆంధ్ర యువతీ మండలికి వెళ్ళగా, గవర్నరు, శ్రీమతి లలితా సచార్ కలిసి నిజామాబాదు, కరీంనగరం జిల్లాల పర్యటనకు వెళ్ళారు.

అగ్గిపెట్టెల సహకార సంఘాలు

విక్రయం పన్ను రద్దుచేసే యోచన

హైదరాబాదు, మార్చి 16: సహకార అగ్గిపెట్టెల కార్ఖానాలలో తయారయ్యే వస్తువులను విక్రయం పన్ను నుండి మినహాయించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విక్రయం పన్నుశాఖ పద్దు క్రింద రు. 11,41,59,900లు మంజూరు కోరుతూ పై విషయాన్ని వెల్లడించారు.

సహకారం అయిన వ్యాపారస్తులకు విక్రయం పన్ను నిబంధనలు ప్రకటనలను సరళతరం చేయాలని కూడ ప్రభుత్వం నిశ్చయించినట్లు చెప్పారు. ఇవి సరళతరం చేసినందుకు పది పదిహేనువేల రూపాయలు సహకారం రుసుం తప్ప వేరే ఛార్జి ఏమీ వుండదన్నారు.

విక్రయం పన్ను ద్వారా వర్తమాన సంవత్సరంలో అదనంగా 94 లక్షల రూపాయల ఆదాయం వచ్చినదని ఆర్థిక మంత్రి చెప్పారు.

మెదక్ జిల్లాలో నిర్మాణాలు

రహదార్ల మంత్రిచే సమీక్ష

హైదరాబాదు, మార్చి 11: రహదార్ల మంత్రి శ్రీ యం. నరసింగరావు గత ఆదివారం తేలికీసంగంవెళ్ళి అక్కడ సుట్టుపటంనుండి అల్లాదుర్గంవరకు 17 మైళ్ళ పొడవున రూ. 30 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డును, సుంకరపల్లిదాటి కడుతున్న చప్టాలను తనిఖీ చేశారు.

తేలికీసంగం అనబడే పురాతన సంగంపద్ద సంగమేశ్వర దేవరలో శివాలయంవుంది. ఇది ప్రాచీన యాత్రాస్థలం. శివరాత్రి వేలాదిమంది యాత్రికులు వస్తారు. ఇక్కడికి.

మంత్రికి దేవాలయసంఘం, విద్యాసంఘం, స్థానిక పంచాయతీబోర్డు సభలు సంఘం స్వాగతం ఇచ్చాయి. మంత్రివెంట కాపనపల్లి శ్రీ బాగారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదార్లు) శ్రీ బాబూరావుకూడ వున్నారు.

శ్రీ బాగారెడ్డి సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానం ఇస్తూ ప్రభుత్వం యాత్రాస్థలాల అభివృద్ధికి కృషి చేస్తున్నారనీ జాతీయ ప్రాముఖ్యం కలిగిన క్షుశాసంగానికి కూడ సర్వసౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.

సంగ్రహ వార్తలు

హైదరాబాద్, మార్చి 12: భారత కార్మిక సంఘాల సమ్మేళనం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీల సంఘం (విజయవాడ) రిజిస్టరు అయింది. దీనికి శ్రీజ. కామయ్య అధ్యక్షుడు శ్రీ టి. గోవిందయ్య కార్యదర్శి.

* * *

నల్లకుంట, కెందుకి, నల్లకుంట పరిధిలోని కంటోన్మెంటు ప్రాంతాలు ఏర్పాటైనాయి.

* * *

పాతపట్నం తోటపుగుడిలోనూ కొత్తపట్నం యకరానికి రు 450 అనుచొప్పున స్వల్పకాలిక అప్పుగా మంజూరు చేయవచ్చునని ప్రభుత్వం ఆదేశించారు.

* * *

వరంగల్లు జిల్లా పర్కాల తాలూకా కొడవటంచలోని శ్రీ లక్ష్మీ నృసింహస్వామి జాతర మార్చి 16 వ తేదీనుండి 27 వరకు జరుగుతుంది.

* * *

గరిమిడిలోని ఫెర్రో అలాయిస్ కార్మికులకు ఆర్. వి. శ్రీనివాసరావుని యజమానులకు కార్మికులకు ఏర్పడిన తగాదాను పరిష్కారంనిమిత్తం హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానమునకు పంపారు.

కొత్తవలస, అన్నదాపురం బియ్యం నూనెమిల్లుల యజమానులకు, కార్మికులకు ఏర్పడిన తగాదాను, నేపడలోని ఉప్పు కొత్తార్ల యజమానులకు కార్మికులకు ఏర్పడిన తగాదాను కూడ పరిష్కారం నిమిత్తం హైదరాబాదులోని కార్మిక న్యాయ స్థానమునకు పంపారు.

* * *

నుగ్గురు కార్మికుల తగ్గింపు సందర్భమున గుంటూరు లూథరియన్ ముద్రణాలయం యజమానులకు కార్మికులకు ఏర్పడిన వివాదమును గుంటూరు కార్మిక న్యాయస్థాన పరిష్కారమునకు పంపారు.

జోనసు విషయంలో చిట్టవలస జూట్ మిల్లు యజమానులకు కార్మికులకు తుమ్మపాల పంచదార ఫాక్టరీ యజమానులకు కార్మికులకు వచ్చిన తగాదాను కూడ పరిష్కారం నిమిత్తం హైదరాబాద్‌లోని కార్మిక న్యాయ స్థానమునకు పంపారు.

సంజీవరెడ్డిని కలుసుకున్నారు.

శ్రీమతి లలితాసచార్ బర్మత్ పురాలోని ఆంధ్ర యువతీ మండలికివెళ్ళగా, గవర్నరు, శ్రీమతి లలితా సచార్ కలిసి నిజామాబాదు, కరీంనగరం జిల్లాల పర్యటనకు వెళ్ళారు.

ఆంధ్ర సోషలిస్టుపక్షం

శ్రీ మధులిమాయే ప్రకటన

హైదరాబాదు, మార్చి 11: ఆంధ్రప్రదేశ్‌లో పనమండి సోషలిస్టులు కేంద్రపార్టీక్రింద వున్నారని సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ మధులిమాయే అన్నారు.

"నిరుడు సభ్యత్వం 7067. ఈ సంవత్సరం కేంద్ర సంఘానికి 8227 సభ్యత్వ దరఖాస్తులు చేరాయి" అనికూడ శ్రీ లిమాయే చెప్పారు.

ఇంతవరకు సభ్యత్వ ఫారములు చేరనందున కేంద్ర పార్టీకి సంబంధించి అంతవరకు ఆంధ్రలో సోషలిస్టు పార్టీ పనిచేయటం లేదనీ, కేంద్రానికి చేరిన సభ్యత్వంతో ఎన్నికలు జరుగుతాయని అన్నారు.

పొగాకు కార్మికుల సమ్మె నిర్ణయం

విజయవాడ, మార్చి 13: ఆంధ్రప్రదేశ్‌లోని నేషనల్ టొబాకో కంపెనీ బ్రాంచీలలో పనిచేసే కార్మికులను సమ్మెకు చేయవలసిందిగా కోరుటకు ఆంధ్రప్రదేశ్ నేషనల్ టొబాకో కంపెనీ మజ్‌దూర్ యూనియన్ కార్యవర్గం నిర్ణయించారు. 1956, 57, 58 సం॥ లకు బోనసు, పండుగ కలవుల కోసం తీపని చేయదలచారు.

ఈనెల 8 వ తేదీన ఇక్కడ జరిగిన కార్యవర్గ సమావేశం యూనియన్ కార్యదర్శి శ్రీ వి. వెంకటస్వామితో కలిసి 15 మందితో సమ్మె నిర్వహణకు కార్యాచరణ సంఘమును ఏర్పాటు చేశారు.

కనిగిరిలో 9 ఇళ్లు దగ్ధం

కనిగిరి, మార్చి 18: నిన్న రాత్రి యిక్కడ సంభవించిన అగ్ని ప్రమాదంలో 9 యిళ్ళు దగ్ధమై పోయాయి. సామాను కూడా బయటకు చేరవేయటానికి వీలులేకుండా పోయింది. ఆరాటంలో వారు తమ తమ సామాను అల్లాడుతున్నారు. గ్రామస్థులు అధికారులు సహాయానికి వచ్చి మంటలను అర్పటంవల్ల, ఎక్కువనష్టం సంభవించకుండా పోయింది.

ఈ అగ్ని ప్రమాదంలో నష్టపోయిన గ్రామస్థులకు ప్రభుత్వం తన సహాయం చేయాలని తాలూకా పోలీసు స్టేషన్ పార్టీ కనిష్టబల్ విజ్ఞప్తి చేస్తున్నారు.

'దేశబంధు' పత్రిక సంపాదకుని మృతి

కొట్టాయం, మార్చి 16: మళయాళం దినపత్రిక 'దేశబంధు' సంపాదకుడు శ్రీ కె. ఎం. కేశవన్ సంపాదకుడు శ్రీ కె. ఎం. కేశవన్ నిన్న ఇవ్వాళ ఉదయం త్రివేంద్రం ఉల్లూరు వైద్యశాలలో అస్వస్థతతో మరణించాడు. అతనికి 61 సంవత్సరాలు.

చేనేతకు దోపతులు చీరెల కేటాయింపు

మొరార్జికి శ్రీ ప్రగడ కోటయ్య సవాదానం

హైదరాబాదు, మార్చి 11: దోపతులు, చీరెలవుత్పత్తిని చేనేతకు కేటాయిస్తే జనం వస్త్రవిహీనులవుతారనటం ఆధారరహితమైన అభిప్రాయం అని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఇటీవల పార్లమెంటు చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆంధ్ర చేనేతకార్మిక కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య అన్నారు.

"చేనేత సంస్థలకు సహాయంచేసే నిమిత్తం జవుళిమిల్లులను మూసివేయాలని ఎవరూ కోరటంలేదు. మిల్లులో చీరెలు, దోపతులు వుత్పత్తిశాతంతగ్గించాలనిమాత్రం కోరుతున్నారు. మిల్లులు తరతరాలుగా చేయగ్గలమీద తయారవుతున్న రకాల వుత్పత్తికి కనీసం లక్షలాది చేనేతవారి జీవనోపాధికి దెబ్బతీస్తున్నారు. చేనేతవారి వుత్పాదక శక్తిని తక్కువగా చూడటం మంచిదికాదు. చేయగ్గాలు అన్నీ కలిసి సాలీనా 600 కోట్ల గజాలవస్త్రములు తయారు చేయగలవు. ఇది ప్రస్తుత దేశావసరా

సహకార సేద్యం: నెహ్రూ పట్టుదల

(1 వ పేజీ తరువాయి)

కొలను అటుల జరపాలంటే, కష్టాలు ఎదురు తగలవని నేను అనను. కష్టాలు అన్నవి కష్టపడకుండా ఎదురవస్తాయి. వాటిని గడవడం ఎట్లాగో మనం ఆలోచించుకోవాలి.

ఈ కష్టాలను ప్రతిబంధకాలనుగురించి సభ్యులు ఆలోచించి "అయ్యా! ఈ కష్టాన్ని ఇట్లుగాటవచ్చు; ఈ ప్రతిబంధకాన్ని ఇట్లాతోలగగొట్టుకోవచ్చు" అని కాదగ్గరకువచ్చి చెబితే ఎంతో సంతోషిస్తాను. అంతేకాని, నాగపూర్‌లో మహాదేశమై కాంగ్రెస్ విధానం ఇదివరకే స్పష్టంగా ప్రకటించిన అనంతరం, ఆ విధానాన్ని కాదని మాట్లాడుతూంటే మాత్రం సరిగా లేదేమో. ఈ తీర్మానాలు అమలు జరగాలంటే, దేశంలో పెట్టుబడిదారీ వర్గం బాగా అడ్డుతగులుతోంది. ఈ అవరోధాన్ని తప్పించుకోవాలంటే, కాంగ్రెస్, ఎంతో పట్టుదలతో ఐకమత్యంతో పనిచేయవలసి వుంటుంది.

ప్రాధాన్యం

నాగపూర్ తీర్మానాలను అమలు పరచడం విషయంలో ముందు నేనూ సహకారాలను, ఆ తర్వాత రెండు మూడు ఏండ్లలో సేద్య సహకారాలను పెట్టాలని మనం అనుకుంటున్నాము. ఇట్లాచేస్తే కర్చు ప్రమాదం ఏమిటో నాకు అర్థంకావడంలేదు. ఈ రెండుమూడు ఏండ్ల సేవాసహకార కార్యక్రమం వ్యవహారంవల్ల మనకు ఎంతో అనుభవం కల్గుతుంది. ఆ అనుభవంతో ముందు అడుగువెయ్యడం తేలిక అవుతుంది.

"అసలు ఈ పని అంటూ ఇంకా ఏమీ ప్రారంభం కాకముందే, ధనిక వర్గాలవారు, పత్రికావాళ్ళు, ఈ తీర్మానాలను గురించి, వీటిల్లో మనం తలెట్టిన కార్యక్రమాన్ని గురించి ఘోరమైన విమర్శలు చేస్తున్నారు. "కాంగ్రెస్‌వాళ్ళు తలపెట్టి సహకారసేద్యం అంటే ఏమంటనుకుంటున్నారు? పైనాలన్నింటి మనిషి నీళ్ళాన్ని తెచ్చి మాకు త్రిమీద పడ్డడానికి కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోంది" అని జనాన్ని వీరు మనుషులు పట్టుకుంటున్నారు. వీరు చేసే కాస్త రకాల విమర్శలు మాకూ వుంటే అవి పిల్లకు తలఅంటూ ఎక్కడకూ వున్నవాళ్ళు అన్న అనుమానంగూడా కల్గుతోంది. ఇంతకాలం ఈ ధనికవర్గాలవాళ్ళు, ఈ పత్రికలవాళ్ళు, మన కన్నకన్నా పూర్వమన్నా మేలు అంటూ వస్తున్నారు. "కాంగ్రెస్‌వాళ్ళు సరకు తప్పుగా తయారుచేస్తారు" అంటారు. ఇంక

క్రీడారంగం

బొంబాయి పై సర్వీసెస్ విజయం

జాతీయ హాకీ సెమిఫైనల్ చేరిక

సర్వీసెస్—2, బొంబాయి—0

హైదరాబాదు, మార్చి 14: ఇక్కడి పోలీసు స్టేడియమ్‌లో సాగుతున్న జాతీయ హాకీ ఛాంపియన్ షిప్ పోటీలలో నేటిసాయంకాలం సర్వీసెస్‌జట్టు 2-0 గోల్సుతో బొంబాయిని ఓడించి సెమిఫైనల్ రౌండు చేరుకొన్నారు. ఈ జట్లకు పోటీ జరగడం ఇది రెండవసారి.

సెమిఫైనల్‌లో సర్వీసెస్, పంజాబ్ జట్లకు పోటీ జరుగుతుంది.

ప్రథమార్థంలో 24 వ నిమిషంలో సర్వీసెస్ లెఫ్ట్‌అవుటు భోలా(కాప్టన్) బొంబాయిజట్టు ఇద్దరిని వేస్తుగా తప్పించుకొని గోలుచేశారు. ద్వితీయార్థంలో 15 వ నిమిషంలో సర్వీసెస్ సెంటర్ ఫార్వర్డ్ జస్వంత్ రెండవ గోలుచేశారు.

బొంబాయిజట్టు క్రిందటి రెండు సంవత్సరాలు కూడా ఫైనల్ చేరుకొన్నారు. నేడు సర్వీసెస్‌జట్టు అన్ని విధాలా వారికన్న గొప్పగా ఆడినారు. లభించిన అవకాశాలన్నీ సరిగా వినియోగించు కొన్నట్లయితే సర్వీసెస్ జట్టు ఇంకా చాలా గోల్సుచేసి ఉండేవారు. ఆటలో చివరివరకు సర్వీసెస్ జట్టుదే పైచేయిగా ఉన్నది. సర్వీసెస్ ఫార్వర్డ్‌స్‌లో భోలా అందరికన్న గొప్పగా ఆడినారు. గోలుచేయడానికి ఎన్నో అవకాశాలు కల్పించినది కూడా ఆతనే. రైట్‌హాఫ్ కిషన్‌సింగ్, సెంటర్ ఫార్వర్డ్ జస్వంత్ విశేషమైన సామర్థ్యం ప్రదర్శించారు.

జట్లు:

బొంబాయి—ఆర్ ఎస్ ఫ్ట్రాంగ్, హెచ్. గోన్‌సాల్వ్సు, జెంటిల్; కార్వాల్‌హో, చెరుమాళ్, సేన్ గుప్తా, బిట్టో (కాప్టన్), టోనీ ఫెర్నాండెజ్, జోడీ మెల్లో, అస్పత్, ఎస్. ఆర్. చవన్.

సర్వీసెస్ — లక్ష్మణ్, మూర్తి, కాంతారావు, కిషన్‌సింగ్, పురాణ్ సింగ్, ధన్సింగ్, జోగ్రా, పీటర్, జస్వంత్‌సింగ్, మూసూగల్, భోలా

పోటీ అంపైర్లు—మోహన్ మీడియా, ఎల్ పి. తెలు మొదటి సెమి ఫైనల్‌లో బెంగాల్, రైల్వేల జట్లకు పోటీ జరుగుతుంది.

వెస్ట్ ఇండీస్ గెలుపొందే సూచన

రావల్పిండి, మార్చి 14: పైశ్యాధిపతి జట్టులో ఇక్కడ సాగుతున్న క్రికెట్ పోటీలో వెస్ట్‌ఇండీస్ జట్టు గెలుపొందే అవకాశం అధికంగా ఉన్నది. యీ పోటీలో రెండవరోజు నేడు వెస్ట్‌ఇండీస్ జట్టు మొదటి ఇన్నింగ్సులో 267 పరుగులకు అవుటు అయ్యారు. సాబర్స్ చాలా సమర్థంగా బాట్ చేసి 75 పరుగులు చేశారు. 9 బౌండరీలు కొట్టారు. కాప్టన్ అలెగ్జాండర్ అవుటుకాకుండా 62 పరుగులు చేశారు. అలెగ్జాండర్, రామదిన్‌కలిసి 53 పరుగులు చేశారు.

ఆట ముగిసేసరికి పైశ్యాధిపతి జట్టు రెండవ ఇన్నింగ్సులో 6 వికెట్లకు 100 పరుగులు చేశారు. వెస్ట్‌ఇండీస్ బౌలర్లలో ఆట్కిన్సన్ 52 పరుగులకు 8 వికెట్లు, టేలర్, రామదిన్ చెరొక వికెట్ తీసుకొన్నారు.

పైశాధిపతిజట్టు మొదటి ఇన్నింగ్సులో 176 పరుగులు చేశారు.

ఈ పోటీ రేపు సమాప్తం అవుతుంది.

సట్‌క్లిఫ్ ప్రతిభ

ఇంగ్లండుతో రెండవ టెస్టులో 61 పరుగులు

అక్లాండ్, మార్చి 14: ఇంగ్లండు, న్యూజిలాండుల రెండవ క్రికెట్ టెస్టు నేడు ఇక్కడ ప్రారంభమైనది. న్యూజిలాండుజట్టు మొదటి ఇన్నింగ్సులో 171 పరుగులకు అవుటుఅయ్యారు. ఇంగ్లండు జట్టు మొదటి ఇన్నింగ్సు ప్రారంభించినా ఆట ముగిసేవేళకు పరుగులు చేయలేదు. వికెట్ నష్టమూ లేదు.

న్యూజిలాండు ఇన్నింగ్సులో పెద్ద బ్యాట్స్‌మెన్ చాలాగొప్పగా బాటుచేశారు. 155 నిమిషాలు ఆడి 61 పరుగులు చేశారు. ఏడు "ఫోర్స్", ఒక "సిక్స్" కొట్టారు.

టెస్టు క్రికెట్‌లోనుంచి విరమించుకుంటున్నట్లు బ్యాట్స్‌మెన్ తన టెస్టు ప్రారంభానికి ముందు ప్రకటించారు.

జాన్‌స్పార్లింగ్ (35), కెన్ బేలా (34) కూడా సమర్థంగా బాట్ చేశారు.

ఇంగ్లండు బౌలర్లలో ట్రూమన్ 46 పరుగులకు 3 వికెట్లు, డెక్‌స్టర్ 26 పరుగులకు 3, లాక్ 29 పరుగులకు 2, టెయిలర్ 50 పరుగులకు ఒక వికెట్ తీసుకొన్నారు.

బాపట్ల టెన్నిస్ టూర్నమెంటు

సింగిల్స్ ఫైనల్‌లో సత్యనారాయణ గెలుపు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

బాపట్ల, మార్చి 13: బాపట్ల రైల్వే క్లబ్ నిర్వహిస్తున్న టెన్నిస్‌టూర్నమెంటు నిన్న సమాప్తమైనది. సింగిల్స్ ఫైనల్‌లో ఆఖరి సెట్‌లో ఒక గేమ్ అయిన తరువాత ఎ. మన్మథరావు, పోటీ నుంచి విరమించుకొన్నారు. కె. వి. సత్యనారాయణ గెలుపొందినట్లు ప్రకటించారు.

పోర్కు-కె. వి. సత్యనారాయణ, ఎ. మన్మథరావు 6-2, 3-6, 0-6, 6-0, 1-0.

డబుల్స్ ఫైనల్‌లో కె. వి. సత్యనారాయణ, ఎస్. భగవాన్ దాస్ 6-4, 6-3, 6-1 ప్రోటుతో ఎ. మన్మథరావు, ఎస్. వెంకట్రాజులను ఓడించారు.

టూర్నమెంటు ముగిసినపిదప జరిగిన సభకు స్థానిక ఎడిషనల్ సబార్డినేట్ జడ్జి శ్రీ ఎమ్. భాస్కరరామశాస్త్రి అధ్యక్షత వహించారు.

పోటీలలో గెలుపొందినవారికి శ్రీమతి టి. వి. రమణారెడ్డి రజత పాత్రలు బహూకరించారు.

బందరు హిందూ కళాశాల వార్షికోత్సవాలు

బందరు, మార్చి 8: స్థానిక హిందూ కళాశాల వార్షిక క్రీడల పోటీలు ఫిబ్రవరి 28 వ తేదీని జరిగినవి. కళాశాల ప్రధానాధ్యాపకులు డాక్టర్ ఎస్. గౌరీశాస్త్రి పతాకోత్సవం జరిపారు. పోటీలు సమాప్తమైన పిదప జరిగిన సభకు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎ. ఎస్. బాలరాజ్ అధ్యక్షత వహించారు. వివిధ పోటీలలో గెలుపొందినవారికి శ్రీమతి ఎ. ఎస్. రాజేశ్వరి బాలరాజ్ బహుమతులు పంచిపెట్టారు. కళాశాల వ్యాయామ విద్యాదర్శకులు శ్రీ కె. వెంకటాచారి వార్షిక నివేదిక సమర్పించారు.

సీనియర్ బాలుర పోటీలలో ఛాంపియన్‌షిప్‌ను సి. హెచ్. శోభనాచలం గెలుపొందారు. ఎ. వెంకటరామారెడ్డి ద్వితీయస్థానం ఆక్రమించారు.

ఆయాపోటీలలో మొదటి రెండు స్థానాలు ఆక్రమించినవారు:

బాలుర పోటీలు:

110 మీటర్లు హర్డిల్స్-1. సి. హెచ్. శోభనాచలం 2. వి. రామమోహనరావు.

పోల్ వాల్ట్-1. జి. శ్రీరామమూర్తి 2. సి. హెచ్. మల్లికార్జునుడు.

100 మీటర్లు-1. సి. హెచ్. శోభనాచలం, 2. కె. నరసింగరావు.

డిస్కస్ త్రో-1. సి. హెచ్. శోభనాచలం 2. ఎమ్. అంకిరెడ్డి.

హైజంప్-1. సి. హెచ్. శోభనాచలం, 2. వి. రామమోహనరావు. 200 మీటర్లు-1. సి. హెచ్. శోభనాచలం 2. వి. రామమోహనరావు.

200 మీటర్లు హర్డిల్స్-1. సి. హెచ్. శోభనాచలం. 2. వి. రామమోహనరావు.

లాంగ్ జంప్-1. సి. హెచ్. శోభనాచలం, 2. వి. రామమోహనరావు.

400 మీటర్లు-1. కె. నరసింగరావు, 2. ఎ. వి. రామరెడ్డి.

షాట్ పుట్-1. సి. హెచ్. శోభనాచలం, 2 వి. రామమోహనరావు.

హాఫ్ మైల్ అండర్ జంప్-1. సి. హెచ్. శోభనాచలం. 2. వి. రామమోహనరావు.

జావలిన్ త్రో-1. సి. హెచ్. మల్లికార్జునుడు 2. ఎమ్. అంకిరెడ్డి.

800 మీటర్లు-1. ఎ. వి. రామరెడ్డి 2. కె. నరసింగరావు.

5000 మీటర్లు-1. ఎ. వి. రామరెడ్డి, 2. యం. లక్ష్మీనారాయణ.

హామర్ త్రో-1. ఎ. వి. రామరెడ్డి, 2. సి. హెచ్. శోభనాచలం.

4 × 100 మీటర్లు రిలే-1 వి. రామమోహనరావు జట్టు 2. సి. హెచ్. శోభనాచలం జట్టు.

4 × 400 మీటర్లు రిలే-1. సి. హెచ్. శోభనాచలం జట్టు 2. ఎ. వి. రామరెడ్డి జట్టు.

ఒక మైలు-1. ఎ. వి. రామరెడ్డి 2. యం. లక్ష్మీనారాయణ.

400 మీటర్లు (పూర్వవిద్యార్థులు) 1. కె. నారాయణరావు 2 సి. మోహనరావు.

ఒక మైలు (అందరు)-1. కె. నారాయణరావు. 2 శివరావు.

బాలికల పోటీలు: త్రో బాల్-1. కె. లలిత 2. కె. నిర్మల. 75 × జాలి 1. కిశోర్ కుమారి 2 కమల.

మ్యూజికల్ ఛైయిర్స్-1. వి. భారతి 2. కిశోర్ కుమారి.

బాస్కెట్‌బాల్ త్రో- 1. కె. లలిత 2. పి. ఆర్. కామేశ్వరి.

రింగ్ టెన్నిస్ సింగిల్స్-1. కె. లలిత 2 పి. ఆర్. కామేశ్వరి.

రింగ్ టెన్నిస్ డబుల్స్ 1. కె. లలిత, పి. ఆర్. కుమారి. 2. కిశోర్ కుమారి, జేబీ సరోజిని.

కాయిట్స్ సింగిల్స్-1 కె. లలిత. 2. ఝాన్సీలక్ష్మి. కాయిట్స్ డబుల్స్-1. భారతి, జేబీ సరోజ. 2. డి. ఎస్. లక్ష్మి, డి. సుబ్బమ్మ. (స్వ. వి.)

గుంటూరు హిందూ కాలేజి వార్షికోత్సవం

గుంటూరు మార్చి 10: హిందూ కళాశాల వార్షికోత్సవం బహుమతుల ప్రదానోత్సవం జిల్లా అధీనజడ్జి శ్రీ ఎం. రామమూర్తి అధ్యక్షతన జరిగినవి. కళాశాల పాలకవర్గ అధ్యక్షులు శ్రీ మాధవపెద్ది హనుమంతరావు బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ శేషభట్ట వేణుగోపాలమూర్తిగారు ప్రార్థన చేశారు. కళాశాల ప్రధానాచార్యులు శ్రీవల్లభ జోస్యుల సుబ్బారావు స్వాగతం చెప్పారు.

సభాధ్యక్షులు శ్రీ ఎం. రామమూర్తిగారు ప్రసంగిస్తూ కళాశాల పుట్టి 24 సంవత్సరాలు అయిందని వచ్చేఏడాది రజతోత్సవం చేసుకుంటుందనీ కళాశాల మాతృ సంస్థఅయిన హిందూ కాలేజ్ హైస్కూలు వచ్చే ఏడాది శతవార్షికోత్సవం చేసుకుంటుందని కళాశాల చరిత్రలో 24 సంవత్సరముల కాలం అంతే ఎక్కువ కాకపోయినా యీ కొద్ది కాలంలోనే హిందూ కళాశాల విద్యార్థులలో నేమి, క్రీడారంగంలో నేమి సత్ సంప్రదాయాలు నెలకొల్పటంలో నేమి మంచిపేరు ప్రతిష్ఠలు గణించుకున్న వన్నారు. ఇందుకు పాలక వర్గమును అభినందించవలసి యున్నదన్నారు. పాలకవర్గంలో పురప్రముఖుల నేకులున్నారని చాలకాలం మంచీ ప్రముఖ న్యాయవాదులే అధ్యక్ష కార్యదర్శులుగ నుండిపాలనా దక్షతతో స్వార్థరహితమైన సేవ చేయటం ప్రశంసార్హమన్నారు.

వివిధశాఖల కార్యదర్శులు ఆయా శాఖల వార్షిక నివేదికలు సమర్పించారు.

క్రీడారంగంలో కళాశాల ఛాంపియన్‌గా మహమ్మద్ కాశీకరా (రన్నర్ అప్) 2 వ వారుగా శ్రీ ఆర్. వి. రమణరావును నిర్ణయించారు.

క్రియాశీలుల పి: వి. రంగాచారి, మాధవపెద్ది శాస్త్రిగారలను క్రికెటులో రజత పాత్రలు ప్రత్యేక బహుమతులుగా యిచ్చారు, శ్రీ ఎ. సీతారామారావుకు ట్రాక్ అండ్ ఫీల్డులో ప్రత్యేక బహుమతి ఇచ్చారు.

శ్రీ మాధవపెద్ది హనుమంతరావు తమ తండ్రిగారి స్మారక ఉత్తమోత్తమ ఆటగాడుగా శ్రీ కె. భాస్కర్. (టేబుల్ టెన్నిస్ ఆటగాడు) కు ఒక బహుమతి ఇచ్చారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయ అంతర్శిక్షణశాల ఆడగాండ్ర గౌరవార్థం హిందూ కళాశాలవారు తేనీటి విందు చేశారు. శ్రీ జి. వి. నరసింహారావు వందనములు సమర్పించారు.

(1) 100 మీటర్ల జాషు- మొదటి వాడు శ్రీ ఎం., డి. కాశీం రెండవ వాడు శ్రీ పి. వి. రమణారావు.

(2) 200 మీటర్ల జాషు-మొదటి వాడు శ్రీ ఎం. డి. కాశీం 2 వ వాడు శ్రీ వి. సుబ్రమణ్యరావు

(3) 400 మీటర్లు 1 ఎ. సీతారామారావు. 2 ఎ. ప్రసాదరావు.

(4) 800 మీటర్లు జాషు: ఎ. సీతారామారావు 2 ఎ ప్రసాదరావు,

(5) 1500 మీటర్లు జాషు 1 ఎ. సీతారామారావు 2 రెడ్డి (రిజర్వుపై తీసుకోబడింది)

(6) హైజంప్ 1- సి ఎ. వి. శాస్త్రి 2 కె. భాస్కరరావు.

(7) లాంగ్ జంప్ (1) ఎం. డి. ఖాసిం. 2 పి. వి. రమణారావు 3 ఎ. ప్రసాదరావు.

(8) హాఫ్-మైల్ జంప్: 1 మహమ్మద్ ఖాసిం 2 ఎస్. హనుమంతరావు.

(9) పోల్ వాల్ట్ 1 పి. ఎ. వి. 2 ఎ కె. భాస్కరరావు.

(10) షాట్ పుట్ 1 మహమ్మద్ ఖాసిం 2 పి. వి. రమణారావు.

(11) డిస్కస్ త్రో పి. వి. రమణారావు 2 మహమ్మద్ ఖాసిం.

)12) జావలిన్ త్రో 1 ఎ. వి. రమణారావు 2 ఆర్. శ్రీరాములు.

(13) హామర్ త్రో 1 వి. సుబ్రమణ్యరావు 2 పి వి. రమణారావు.

(14) ఇండియన్ జస్టిస్కు 4 కె. సుబ్రహ్మణ్యం 2 ఎ. ప్రసాదరావు.

(15) యూరోపియన్ జస్టిస్కు 1 కె. జగన్నాథశర్మ 2 జి. ఉపేంద్ర సుత్త.

రక్షణ ఖర్చులో కోత

కృష్ణమాచారి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 13: రక్షణశాఖ బడ్జెట్‌లో రు 24 కోట్లు తగ్గించేముందు దేశంయొక్క రక్షణను సరించి ప్రభుత్వం పొదుపుగా పరిశీలించిందని, రక్షణ వ్యవహారాలు చూచేపార్లమెంటరీ పార్టీకాయి సంఘానికి, రక్షణ మంత్రి శ్రీ కృష్ణమాచారి వివరించి చెప్పినట్లు తెలుస్తున్నది.

భారత అమెరికాల సైనికసంధిని బట్టి, పాకిస్తానీలు ఆదేపనిగా భారత సరిహద్దును అతిక్రమించటాన్ని బట్టి, యీ కోతి మంచిదేనా? అని అంశం యీ చర్చల్లో వచ్చిందని భావిస్తున్నారు.

ఈ విషయాలన్నిటినీ పరిశీలించిన మీదటనే యీ నిర్ణయం జరిగిందని రక్షణమంత్రి తెలిపివున్నారు.

బ్యాంకు ఉద్యోగుల వివాదం

పరిష్కారానికి శ్రీ నందా ప్రయత్నం

న్యూఢిల్లీ, మార్చి 14: బ్యాంకింగ్ పరిశ్రమలో వివాదాల పరిష్కార మార్గాన్ని కనిపెట్టేందుకు ఈ పదిరోజులలోనూ బ్యాంకు ఉద్యోగాలకు సంబంధించిన వివిధ సంఘాల ప్రతినిధులతో కేంద్ర మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా కలుసుకొని సమాలోచనలు జరిపే అవకాశం కనిపిస్తున్నది.

బ్యాంకు అవార్డు అమలులో ఉంచే వ్యవధి ఈ నెల 31 తో పూర్తి అవుతుంది. కనుక బ్యాంకు ఉద్యోగుల వేతనాలూ తదితర సమస్యల పరిశీలనకు త్రైపాక్షిక సమావేశం ఈ నెల 17 న జరగనున్నది. అధికారిత్యా అయితే వాయిదా పడింది కానీ, అసలు జరగనే జరగదేమోనని భావిస్తున్నారు. భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నాయకత్వంలోని అఖిల భారతబ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధులకు ఆహ్వానం పంపించి సందుకు అనుమతిగా ఈ త్రైపాక్షిక సమావేశంలో పాల్గొనడానికి అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘమూ అఖిలభారతి స్టేట్‌బ్యాంకు ఉద్యోగుల సమాఖ్యా నిరాకరించినవి. అసలు బ్యాంకు ఉద్యోగులకు భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నాయకత్వంలోని సంఘం ప్రాతినిధ్యం వహించునని పైన వివరించిన రెండు సంఘాలూ వాదిస్తున్నవి. ఈ చిక్కు కారణంగా బ్యాంకు ఉద్యోగులకు సంబంధించిన సంఘాల ప్రతినిధులను విడివిడిగా కలుసుకుని మాట్లాడాలని శ్రీ నందా సంకల్పించారు.

శ్రీరామకృష్ణపరమహంస 124 వ జయంతి

రాజమండ్రి, మార్చి 12: శ్రీ రామకృష్ణపరమహంస 124-వ జయంత్యుత్సవసందర్భంలో నిన్న సాయంకాలం శ్రీ రామకృష్ణ సేవాసమితి సభామండపంలో శ్రీ ఎస్. భండార్కర్ అధ్యక్షతను సభ జరిగింది. కళాశాల అధ్యాపకులు శ్రీ టి. రంగారావు, శ్రీ ఏనుగు తిమ్మరాజకవి ప్రసంగించారు. స్వామి నిర్వికల్పానంద వందనసమర్పణచేశారు. (స్వ. వి.)

ఉపమంత్రి శ్రీ బి. యస్. మూర్తి

రాజమండ్రి, మార్చి 12: శ్రీ బి. యస్. మూర్తిని భారతప్రభుత్వ ఉపమంత్రిగా నియమించినందుకు కృతజ్ఞతను తెలుపుతూ-శ్రీ మూర్తిని అభినందిస్తూ, రాజమండ్రిలోని కంబాలు పేటలో శ్రీ పోతుమూడి నారాయణమూర్తి అధ్యక్షతను జరిగిన పౌరసభలో పలువురు ప్రసంగించారు. (స్వ. వి.)

తెలుగు భాషలో పరిపాలన

త్వరలో ప్రత్యేకోద్యోగి

హైదరాబాద్, మార్చి 12: "ఈ రాష్ట్రంలో తెలుగును అధికారభాషగ అమలుజరిపే కార్యక్రమ నిర్వహణకు, అందుకు సంబంధించిన సాధకబాధకములనుగూర్చి విచారించుటకు త్వరలో ప్రభుత్వం ఒక ప్రత్యేకోద్యోగిని నియమిస్తారని" ఇవ్వాళ శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

శ్రీ బాబిలాల్ గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఈ సందర్భంలో మద్రాసులో ఎంతవరకు జరిగింది, తమకు తెలుగునని అవిషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు జరుగవలసిన ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్రలో కొత్త రైలు మార్గాలు

ధనాభావం, అత్యవసర వస్తువుల కొరత ఫలితంగా కొత్త రైల్వే మార్గాలకు సంబంధించిన ప్రతిపాదనల పరిశీలనకు భారతప్రభుత్వం నిస్సహాయత తెలియబరచిందని కాకినాడ శాసనసభలో రవాణాశాఖ మంత్రి శ్రీ యం. నరసింగరావు చెప్పారు.

శ్రీ కె. సుందరసరావు ప్రశ్నకు సమాధానం యిస్తూ ద్వితీయ ప్రణాళికలో భద్రాచలం మీదుగ విశాఖపట్నంనుండి కొత్తగూడెంవరకు పెద్ద రైలుమార్గంపేయాలని రాష్ట్రప్రభుత్వం భారతప్రభుత్వానికి సూచించినట్లు చెప్పారు. ఈ ప్రతిపాదనలో భద్రాచలంరోడ్డు స్టేషన్‌ను భద్రాచలం పట్టణమును రైలుమార్గంతో కలపటంకూడ వుందన్నారు.

తృతీయ ప్రణాళికలో చేర్చవలసిన కొత్త రైలుమార్గాల విషయమై కేంద్ర ప్రభుత్వం తమనేమీ అడుగలేదని మంత్రి శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మగారు చెప్పారు.

తిరుపతిలో వైద్య కళాశాల

దేవస్థానం చే 10 లక్షలు మంజూరు

హైదరాబాదు, మార్చి 14: తిరుపతిలో వైద్య కళాశాలను వచ్చే ఏడాది నుంచి నెలకొల్పటానికి తిరుపతి దేవస్థాన నిర్వాహక సంఘం నిన్న ఇక్కడ సమావేశమై దేవస్థానం నిధినుండి పది లక్షల రూపాయలు మంజూరు చేశారు.

తిరుపతిలో ఆస్పత్రి అభివృద్ధి నిమిత్తం బొంబాయి వాస్తవ్యులు శ్రీ మయూరు రక్షలు విరాళం ఇది వరకే ప్రకటించారు. ఉదార స్వభావం గలవారు విరాళాలు ఇస్తే వారి పేరట కళాశాలలో కొన్ని భవనాలు నిర్మించటానికి ప్రభుత్వం వారు నిర్ణయించారు.

ఈ ఏడాదికి దాదాపు 3 కోట్ల టన్నుల బియ్యోపపంటు

8 కోట్ల 15 లక్షల ఎకరాలలో సాగు: కేంద్ర ఆహార వ్యవసాయశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 14: బియ్యంపండించే విషయంలో భారతదేశం కొత్త విజయం సాధించింది. 1956-57 లో దేశం మొత్తంమీద 288 మిలియన్ టన్నుల బియ్యంకంతగా 1958-59 లో 297 మిలియన్ టన్నుల బియ్యం పండినవి.

కేంద్ర ఆహార వ్యవసాయశాఖకు చెందిన ఆర్థిక విపరాలశాఖ కైరక్షణ కార్యాలయం సమర్పించిన భోగట్టా ప్రకారం 1958-59 లో దేశంమొత్తంమీద 8,15,90,000 ఎకరాలలో వరి వేశారు. 2,97,21,000 టన్నుల బియ్యం పండినవి. 1957-58 లో దేశం మొత్తంమీద 7,94,47,000 ఎకరాలలో వరివేశారు. 2,48,85,000 టన్నుల బియ్యం పండినవి. అంటే 1958-59 లో 21,48,000 ఎకరాల భూమిలో వరివేశారు. అంటే వరివేసే భూమి సుమారు 2.7 వంతులు ఎక్కువైంది. 48,86,000 టన్నుల బియ్యం ఎక్కువ పండినవి. ఉత్పత్తి సుమారు 19.4 వంతులు ఎక్కువైంది. గత అయిదు సంవత్సరాలలో వరివేసిన భూమితో పోల్చితే వరిపండినభూమి 35,91,000 ఎకరాలు ఎక్కువైనది. అంటే సుమారు 4.6 వంతులు పెరిగింది. 81,45,000 టన్నుల బియ్యం ఎక్కువ పండినవి. ఉత్పత్తి సుమారు 11.8 వంతులు ఎక్కువైనది.

వరివేసిన భూమి ఎక్కువ కావడం కంటే సగటున దిగుబడి వంతులు ఎక్కువ కావడమే ప్రధాన కారణం.

శ్రీ వి. బి. రాజు స్థానే మరొక మంత్రి

అదిష్ఠానవర్గంతో ముఖ్యమంత్రి చర్చించవచ్చు

హైదరాబాదు, మార్చి 14: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి గోజరు కావలసిందిగా ప్రత్యేక ఆహ్వానం వచ్చింది.

ఢిల్లీలో పుంజాగా ముఖ్యమంత్రి కాంగ్రెసు పెద్దలతో ప్రణాళికమంత్రి శ్రీ వల్లూరు బసవరాజు రాజీనామా ఇచ్చినందున మంత్రివర్గంలో ఏర్పడిన ఖాళీని భర్తీచేసేవిషయంకూడ సంప్రదింపబగలరనుకుంటున్నారు.

దేవాలయ శిల్ప పరిశీలన సంఘం

హైదరాబాదు, మార్చి 14: దేవాలయ శిల్ప పరిశీలన సంఘం సమావేశం ధర్మాదాయాల మంత్రి శ్రీ భీగవంత రావు అధ్యక్షతను మార్చి 30 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుంది.

ఈ సంఘంలో రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు, స్థానికపాలనమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, ఆంధ్ర పత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్, శ్రీ యస్. రామేశం, డాక్టరు మూలేమండ రామారావు, శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ సభ్యులుగా వున్నారు.



ఆకాశవాణి

మంగళవారం, మార్చి 17:

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 కె. వా. 7-15 సూక్ష్మ సత్యనారాయణ (విజయవాడనుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీతపాఠం.

మ॥ 12-30 పర్చాస్ హుసేన్ 1 కార్మికుల కార్యక్రమము: లలిత సంగీతం 1-30 వాద్యగోష్ఠి 1-50 కె. వా. 2 పరుచిన్ 2-10 ఉ. వా. 2-20 వి. వరె.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 కన్నడమున కార్యక్రమము 7 కె. వా. 7-15 మరాటీలో కార్యక్రమము 7-30 సాహిత్య సందిని (విజయవాడనుండి రిలే) 7-45 శ్రోతలఉత్తరాలకు జవాబులు(ఉర్దూ) 7-50 ప్రసంగము (ఉర్దూ) 8 శ్రోతలు కోరిన పాటలు 8-30 కర్ణాటక సంగీత గోష్ఠి 9 ఆం. వా. 9-15 ఉ. వా. 9-30 నాటిక 10 జి. ఎమ్. ఖాన్: సారంగి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరె.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 పి వరె 2-10 వరకు లిస్.

(60.14 మీటర్లు)

సా॥ 6 ఎ వరె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 కె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ వరె 7-45 వీణ 8 ఎ వరె 9-15 హనుమకొండ ఎస్. రాజం 9-30 ఎ వరె 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుశ్రీ దయ 6-35 వాద్యసంగీతం 6-40 భక్తిరంజని 7 కె. వా. 7-15 సూక్ష్మ సత్యనారాయణ 7-45 సంగీత శిక్షణ 8 ఆ. వా. 8-15 హిందీ వా. 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కె సాతా రాజారావు వీణ 1 (హైదరాబాద్ నుండి రిలే) 1-30 శాస్త్రీయ సంగీతం 1-50 కె. వా. 2 ప్రసార సమాప్తి.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామ. కార్య. 7 కె. వా. 7-15 గ్రామ॥ కార్య॥

7-30 సాహిత్యసందిని 7-45 కూచిపూడి యక్షగానాలనుండి పాటలు 8 కె. సాతా రాజారావువీణ 8-30 లలిత సంగీతం 9 ఆం. వా. 9-15 పదాలు 9-30 ఎ ఐ ఆర్ వాద్యబృందము 10 సూక్ష్మ సత్యనారాయణ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(819.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7 తుంది ప్పాడల్ గళి 7-15 తమిళ వా 7-30 సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎవరె 7 కె. వా. 7-15 సంగీతమంజరి 7-30 ఎవరె 8 ఆం. వా.

మ॥ 12 కార్మికుల కార్యక్రమము (తమిళము) 1 ఎవరె 1-30 ఆం. వా. 1-40 గీతమంజరి 1-50 కె. వా. 2 లలిత సంగీతం.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆం. వా. 6-05 ఎవరె 6-15 కల్యాణీపద్మభాధన్ 7-00 కె. వా. 7-15 వేణువు, గోటు వాద్యం 7-30 ఇళైయిన్ వళియాగి: శిర్పతిల్ నాట్యం (తమిళము) 7-45 ఎవరె 9 ఆం. వా. 9-15 హిందీ: నాటిక 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము (విజయవాడనుండి రిలే) 10 ఎ వరె 10-30 ప్రసార సమాప్తి.

శ్రీ శ్రీ శ్రీ

పెనుమత్స గ్రామములోని శ్రీ శ్రీ మహాయోగిని నిర్వికల్ప సమాధినుంచి బయటకు వచ్చి లక్షలాది ప్రజలకు దర్శన మీయడం అందరకు విదితమె.

అదేరీతిగా స్వస్తశ్రీ చాంద్రమాన విళంబినామ సంవత్సర ఫాల్గుణ శు 15 కుజవారం (మంగళవారం తే. 24-3-59 తేదీన) ఉదయం 5-12 గంటలకు బయటకు వచ్చి ఆరోజు మాత్రం దర్శన మీయుదురు. భక్తులకు విజ్ఞప్తి చేయుచున్నారము.

పెనుమత్స ఆశ్రమ కార్యనిర్వాహులు.

12—3—59.

గర్భనిరోధము

సంసార జీవితం అనుభవించుచు కూడ, ఆపరేషను లుండులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి సవినమైన 21 మార్గాలు 'సంతానము' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవుసరం లేనపుడు గర్భ